మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సాంకేతిక విద్యపై దృష్టి పెట్టాలి

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ నగరంలోని టీచర్స్ కాలనీలో గల దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన శిక్షణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో యువతకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి, శిక్షణా విధానం, కోర్సులు, ఉపాధి అవకాశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా జీవితాల్లో మార్పు తీసుకురావాలని ప్రోత్సహించారు. అదేవిధంగా మహబూబ్ నగర్ నగరంలోని మెప్మా కార్యాలయంలో మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ సెంటర్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ అత్యవసరమని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే, భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు పొందాలంటే సాంకేతిక విద్యపై దృష్టి పెట్టాలని, ఉచితశిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, నాయకులు రఘుదాసరి, సతీష్ కుమార్, శిక్షణ కేంద్రం నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి అవకాశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకుంటున్న విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### చదువులో ప్రతిభ చాటి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### గురుకుల పాఠశాల పర్యటనలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. మంగళవారం ఉండవెల్లిలోని ప్రభుత్వమైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, భోజనశాల, నిల్వ గది, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంట గదిలో ఎల్లప్పుడూ శుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణం ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టోర్‌రూమ్‌లో అవసరమైన సరుకులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని ఆదేశించారు. తరువాత విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్ భోజనం, క్రీడా సమయం, తరగతులు, మరుగుదొడ్ల పరిశుభ్రత, ఆరోగ్యసంరక్షణపై వివరాలు తెలుసుకోగా, విద్యార్థినులు సంతృప్తికరంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థినులు బాగా చదివి రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన మార్గదర్శనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మరుగుదొడ్లు రోజుకు కనీసం రెండు సార్లు శుభ్రం చేయాలని, పాత వస్తువులను తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు., అనుమతి లేని వ్యక్తులను పాఠశాల ప్రాంగణంలోకి అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ధరణీషా, ఎంపీడీఓ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, తదితరులున్నారు.

## నాణ్యత తనిఖీ చేసి

# విద్యార్థులతో భోజనం చేసి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

### హన్వాడ, వేపూర్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

### విద్యార్థినిలు కష్టపడి చదవాలని సూచన



భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**హన్వాడ, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** విద్యార్థులు వారి మంచి భవిష్యత్తు, ఉన్నతమైన వృత్తి సాధన కోసం కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. హన్వాడ మండల కేంద్రంలోని హన్వాడ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల (ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్)ను, వేపూర్ మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. తొలుత హాన్వాడ మహాత్మా జ్యోతి బా పూలే బిసి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ ఇప్పటి నుంచే క్రమశిక్షణతో చదువు పై దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాలలోని వంటగది నితనిఖీ చేసి కలెక్టర్ భోజనం నాణ్యతను పరిశీలించారు. వంటగది శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, భోజనం మెనూ ప్రకారం పెట్టాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లను, డార్మిటరీని, తరగతి గదులను పరిశీలించారు. ముఖ్యంగా వేసవి కాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం హన్వాడ మండలంలోని పల్లెమోని కాలనీ సమీపంలో ఉన్న వేపూర్ బి. సి సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ మంగళవారం వ్రాసిన ఎస్ఎస్‌సి బయాలజీ పరీక్ష పేపర్ ఎలా వచ్చింది, పరీక్షా ఎలా రాశారు? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల జీవితంలో ముఖ్యమైన తొలి మైలురాయి అని, అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. పరీక్షలను భయం లేకుండా ఆత్మ విశ్వాసంతో రాయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హీమోగ్లోబిన్ స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారా అని అడిగారు. మంచి ఆరోగ్యానికి ఆకుకూరలు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని, అవి ఐరన్, కాల్షియం, ప్రోటీన్లను అందిస్తాయని తెలిపారు. పాఠశాలలోని డార్మిటరీని పరిశీలించి వేసవి లో ఇబ్బంది లేకుండా ఫ్యాన్ లు అవసరమైతే అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదినీ , స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, గుడ్ల నిల్వలను కూడా తనిఖీ చేశారు. భోజన నాణ్యత పరిశీలించి తదనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా



విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

### సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణను

# వేగవంతం చేయాలి

### వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### సాగునీటి, తగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్7 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రాధాన్యతా క్రమంలో సకాలంలో పూర్తిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ నీటిపారుదల, రెవిన్యూ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నూతనంగా నిర్మించబడుతున్న సాగునీటి ప్రాజెక్టులతో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, డిండి, కల్వకుర్తి మహాత్మా గాంధీ ఎత్తిపోతల, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని, ఈ ప్రాజెక్టులు జిల్లాలో సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, భూ సేకరణ, నిర్మాణ పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇంకా కావాల్సి న భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే, శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో ప్రస్తుత నీటి నిల్వల పరిస్థితిపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. రాబోయే మూడు నెలలపాటు జిల్లాలో సాగు మరియు త్రాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, రెవెన్యూ అధికారులు నీటి పారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారానే ఇసుక రవాణా..



మొల్గర వద్ద ఇసుక రీచ్ లను పరిశీలిస్తున్న కలెక్టర్

### ఆఫ్లైన్ ద్వారా ఇసుక తరలిస్తే చర్యలు

### ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణ

### అధికారులు, సిబ్బంది నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యత వహించాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇసుక రీచ్ నుంచి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మన ఇసుక మన వాహనం ఆన్లైన్ పద్ధతిలోనే రవాణా కొనసాగించాలని, అందుకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం మొల్గర, పెద్దాపూర్‌లలో ఉన్న ఇసుక రీచ్‌లను మండల స్థాయి అధికారులతో కలిసి రీచ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాలు, తరలింపు విధానాలను పరిశీలించారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు, ప్రజలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుకరవాణా ఆన్లైన్ విధానంలోనే జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి ఇసుకను తరలిస్తున్నది స్పష్టంగా నమోదు కావాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, రాత్రి వేళల్లో తాను సీసీ కెమెరాలోని రికార్డులను పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్ అనుమతులు లేకుండా ఆఫ్లైన్‌ద్వారా ఎవరైనా ఇసుక తవ్వకాలు, రవాణా జరుపుతే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుకరవాణా అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖల అరికాళ్ళ సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ వివరించారు. నియంత్రించి అది. కారులే నియమాలు ఉల్లంఘించిన బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక పంపిణీ జరిగితే పార దర్శకత పెరిగి, అక్రమాలు తగ్గుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనుమతించిన ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక అక్రమరవాణాపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆదేశాలమేరకు మన ఇసుక మనవాహనం ఆన్లైన్‌ద్వారా జిల్లాలో ఇసుకరవాణా జరగాలని కలెక్టర్ ఈసందర్భంగా పేర్కొన్నారు. మనఇసుక మన వాహనం పోర్టల్‌లో నమోదు చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణా అనుమతి ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దశలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులోకి రావడంతోపాటు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అవుతాయని పేర్కొన్నారు. కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో పాటు ఉప్పునుంతల తహసీల్దార్ అద్దంకి సునీత, ఉపతహసీల్దార్ రమేష్ నాయక్, ఎస్సై వెంకట్ రెడ్డి, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ వేముల నరసింహారావు, స్థానిక రెవెన్యూ అధికారులు కలెక్టర్‌తో పాటు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డికి

# జాతీయ హోదా కోసం పోరాటం

- విభజన హామీలు మరిచిన కేంద్రం
- తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోని బిజెపి
- 13ఏళ్ల అధికారంలో పేదోడికి న్యాయం చేయని మోడీ
- రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలి
- సంఘటన్ సోచన్ అభియాన్

### కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ హోదా కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తుందని, విభజన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతున్న తెలంగాణ ప్రయోజనాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ పట్టించుకోవడంలేదని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సౌభాగ్య గార్డెన్ ఆవరణలో గల డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన "సంఘటన్ సోచన్ అభియాన్" కార్యక్రమం డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంతో పాటు నియామక పత్రాలను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను సాగు తాగు నీటికి పెద్దపీట వేస్తూ ఏర్పాటు చేసిన ప్రాజెక్టు అని ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రంలోని మోదీసర్కార్‌ను ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతోపాటు తెలంగాణకు విభజన హామీలు అమలు చేస్తూ హక్కుగా రావాల్సి న నిధులు కేటాయించాలని కోరిన ఉలుకు పలుకు లేదని ఆయన బిజెపిని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగు తాగునీటి అవసరాలు రంగారెడ్డి నల్గొండ జిల్లాలకు తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం మాత్రం ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ప్రజలకు మేలు చేకూర్చే ప్రయోజనాలు అంటే బిజెపికి పట్టదని అదానీ, అంబానీలకు తప్ప బిజెపికి పేద ప్రజలకు న్యాయం చేయడం తెలియదన్నారు. "సంఘటన్ సోచన్ అభియాన్"అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను చేస్తూ క్షేత్రస్థాయి -మిగతా4లో..

# అమృత్ 2.0 పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### పెద్దగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేసిన కలెక్టర్



డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0పథకంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో - మిగతా4లో..

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్7 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి రూ.5లక్షలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని, దాంతో ఎన్నో ఏళ్లుగా సొంతఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు సొంతగూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ వారికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం పరిధిలోని 8మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.



ఇందిరమ్మ ఇంటి లబ్ధి దారులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెద్ద కొడుకు నై ఉంటా: ఎమ్మెల్యే**

వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి తాను పెద్దకొడుకుగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని వనపర్తి శాసనసభ్యు తూడి మేఘారెడ్డి చెప్పారు. వనపర్తి పట్టణంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు తన తరఫున పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సొంత ఇంటి కల నెరవేరుతుందో లేదో అని భయపడిన తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో రాజ్యాలు మారాయి రాజకీయ నాయకులు మారారు గాని ఒక ఇల్లు కట్టించలేదనీ కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు చేయూతనిస్తూ సొంత ఇంటిని ఏర్పాటు చేస్తుందని వారు చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ మాధవి రమేష్, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందజేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలి

### ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### ఉండవెల్లి పర్యటనలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## విద్యార్థులకు పండ్లు, వాటర్ బాటిల్ పంపిణీ



విద్యార్థులకు పండ్లు,వాటర్ బాటిల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిలకొండ ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మండల కాంగ్రెస్ నాయకులు వై.పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, వాటర్ బాటల్ పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని వివిధ గ్రామాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో వాటర్ బాటిల్లు,అరటిపండ్లను మండలంలోని 600 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కృషి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపాజి, కాంగ్రెస్ అధ్యక్షులు జి రవీందర్, నాయకులు తిరుపతయ్య గౌడ్, రామస్వామి, యూనుస్ అలీ, నాగరాజు, దస్తగిరి, రెహమాన్, జావీద్, ఖజా,వి బాలరాజ్, మైబు, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలి: ఎస్‌ఎఫ్‌ఐ



వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు రెండు,నాలుగు, ఆరవ సెమిస్టర్‌తో పాటు ఐదవ సెమిస్టర్ సప్లమెంటరీకి షెడ్యూల్ ప్రకటించారని దానితోపాటు మొదటి,మూడవ సెమిస్టర్ సప్లమెంటరీకి అవకాశం కల్పించాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. ప్రవీణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పై తరగతులైన పీజీ, బీఎడ్ ఎంట్రెన్స్లు రాయాలన్నా అదేవిధంగా ఇతర ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లాలన్నా ఖచ్చితంగా డిగ్రీ అవసరమని కాబట్టి మానవతా దృక్పథంతో డిగ్రీఫైనల్‌ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు ఒకటవ,మూడవ సెమిస్టర్ పరీక్షలకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రవీణ సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బత్తిని రాము, ఉపాధ్యక్షులు ఉదయ్,సుధాకర్ సహాయ కార్యదర్శులు తౌపిక్, త్రివేణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 14లోపు గేట్ల తాళాలు తొలగించాలి

### అంబేద్కర్ విగ్రహ సందర్శనకు సీఎం అనుమతి తీసుకోవాలా?

### జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య



కోడ్గల్ యాదయ్య (ఫైల్)

**మహబూబ్‌నగర్,ఏప్రిల్7 ప్రభాతవార్త:**హైదరాబాద్ ట్యాంక్ బండ్ సెక్రటేరియట్ వద్ద భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం దేశంలో మొట్టమొదటగా 125 అడుగుల అతి పెద్ద కాంస్య విగ్రహం 2023 ఏప్రిల్ 14న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ తో కలిసి ఆవిష్కరించి జాతికి అంకితం చేసారని అంతటి గొప్ప విగ్రహానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గేట్లకు తాళాలు వేసి కనీసం సందర్శనకు కూడా అవకాశం లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం అని మహబూబ్ నగర్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ప్రశ్నించారు. సుమారు 11 ఎకరాలకు పైగా స్థలంలో లైబ్రరీ మ్యూజియంతో పార్లమెంటు ఆకారంలో 125 అడుగుల అతి భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారని ఇది జాతికే గర్వకారణం అన్నారు. ట్యాంకుబండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహాన్ని చూడకుండా గేటుకు తాళాలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఈ విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు అట్లూరి లక్ష్మణ్, వివేక్, సీతక్కగాని ఇతర దళిత ఎంపీ, ఎమ్మెల్యేలు ఎస్సీ రిజర్వేషన్ మీద గెలిచి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్‌కు జరుగుతున్న అన్యాయం గురించి ఎవ్వరూ సీఎంతో మాట్లాడకపోవడం, నోరు తెరువక పోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఈనెల 14లోపు అంబేద్కర్ జయంతి వరకు తాళాలు తొలగించి సందర్శనకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

**మద్దూరు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మద్దూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 69 మంది లబ్ధిదారులకు రూ. 69.84 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు, అలాగే 40 మంది లబ్ధిదారులకు రూ. 19.56 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ చెక్కులను సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మహేష్ గౌడ్, ఆర్ఐ అమరేందర్ శెట్టి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఢిల్లీ కర్ సరస్వతి, వైస్ చైర్మన్ భాగ్యశ్రీ, వార్డ్ కౌన్సిలర్లు సంగీత, శివకుమార్, గోవిందు, సంజీవ్, దినేష్, నరసింహులు, గోపాల్, మోలానా తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ళ నరసింహులు, రఘుపతి రెడ్డి, జంగం బాబు, నిర్జింత తిరుపతి రెడ్డి, బాలయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, జనార్ధన్, యాసిన్, జీడి ప్రకాష్, పల్లెగడ్డ వెంకట్, నరసింహులు గౌడ్, చందు, రియాజ్ తదితర నాయకులు హాజరయ్యారు.

## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన యువకులు



తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన యువకులు

**దామరగిద్ద, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం విట్లపూర్ గ్రామంలో తెలంగాణ జాగృతి పార్టీలో యువకులు చేరారు.జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించబడింది. పార్టీలో చేరిన వారందరికీ కాండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, కవిత అక్క స్థాపించబోయే పార్టీ విట్లపూర్ గ్రామంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ పని చేస్తుందని, నారాయణపేట్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన గుట్టాలి భీంశప్ప, గుట్టాలి నర్సప్ప, ఇడిగి జగదీశ్, బోరబండ సైదులు, గుట్టాలి అంజప్ప, మాల హన్మప్ప, గుట్టాలి వెంకటేష్, గుట్టాలి వెంకటప్ప, గుట్టాలి శ్రీనివాస్ తదితరులను అభినందించారు. ఈ నెల 25న కవిత అక్క పార్టీ ప్రకటించనున్న నేపథ్యంలో విట్లపూర్ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని సమస్యలపై పోరాటం చేసి, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, సమస్యల పరిష్కారానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గుట్టాలి భీంశప్ప మాట్లాడుతూ, గ్రామంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధి కోసం కూడా నిరంతరం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చాపల శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విట్లపూర్ యువత గవినోళ్ల శ్రీనివాస్, చాపల శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించారు. వారు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత

**జడ్చర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** జడ్చర్ల క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బాదేపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు మీడియం స్కూల్లో 100 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించారు. దాత చిత్తనూరి రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్లాసుమేట్ క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి ప్రదీప్, సభ్యులు వెంకటయ్య, వాసవి క్లబ్ రీజన్ సెక్రెటరీ లట్టుపల్లి శేఖర్, జోన్ చైర్మన్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు అమరావతి, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం



హెల్త్ డే ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రతి మనిషి జీవితంలో ఆరోగ్యంగా ఉండడం ప్రధానమని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఎవరైనా సరే తాము అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గద్వాల పాత డీఎంహెచ్వో కార్యాలయం వద్ద గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ హెల్త్ డే ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులతోపాటు ముఖ్య అతిథులు, వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా పాత బస్టాండ్ మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్" నినాదంతో ఈ ఏడాది వరల్డ్ హెల్త్ డే ను నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా వైద్యాధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి మనిషి తమ జీవితంలో వ్యాయామాన్ని, యోగ, ధ్యానంను ఒక భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ మనిషికి ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృధానే అని అభిప్రాయపడ్డారు.

అందుకే మన పెద్దలు "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేసి అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, డిడబ్ల్యుఓ సునంద, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, పలువురు కౌన్సిలర్లు, లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి సేవా భావం పెంచడమే బిజెపి లక్ష్యం



ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగరవేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** దేశంలో ప్రజలకు దేశభక్తి, సేవాభావం పెంచడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ బిజెపి నాయకులు చిందె శ్రీనివాసులు, అశోక్ గోపాల్ యాదవ్, మండల సురేష్ తదితరులు అన్నారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బీచుపల్లి గౌడ్ చౌరస్తాలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 47 సంవత్సరాలగా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ హిందువులను సమైక్యం చేయడమే కాకుండా సర్వమేత సమ్మేళనాన్ని బోధిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వివరించాల్సిన అవసరము బిజెపి కార్యకర్తలపై ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారెంటీల అమలు విషయంలో ఘోరంగా విఫలమవుతున్న విషయాన్ని రాబోయే ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలకు వివరిస్తూ బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందుగా బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మండల సురేష్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు జిందె జ్యోతి శ్రీనివాస్, పుల్లరి భరత్, లలితా రాజు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,, ఆంజనేయులు ముదిరాజ్, ఎద్దుల రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, జిల్లా నాయకులు ఆనంద్, అబ్దుల్ సమాద్, లక్ష్మీకాంత్, తదితరులతో పాటుగా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పీయూలో స్టేట్ లెవెల్ ఎన్‌ఎస్‌ఎస్ కాన్ క్లేవ్

### హాజరు కానున్న విప్ యెన్నం, ఎంపీ డీకే అరుణ

### మీడియా సమావేశంలో పియు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ వెల్లడి



మాట్లాడుతున్న పియు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ కాంక్లేవ్ నిర్వహించనున్నట్లు పియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ప్రవీణ వెల్లడించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె. ప్రవీణ మాట్లాడుతూ బుధవారం స్టేట్ లెవెల్ ఎన్ఎస్ఎస్ కాన్క్లేవ్ మేరా యువ భారత్" "వికసిత్ భారత్ 2047" కార్యక్రమంలో ఘనంగా జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి (చీఫ్ ప్యాట్రన్) ప్రొ॥ జి.ఎన్. శ్రీనివాస్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ (ప్యాట్రన్) పి. రమేష్ బాబు హాజరై ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలోని సుమారు 100ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుంచి దాదాపు 400 మంది వలంటీర్లు ఈ కాన్క్లేవ్‌లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పోస్టర్ ప్రజెంటేషన్, సెమినార్ ప్రజెంటేషన్, దేశభక్తి గీతాల ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు వివరించారు. మేరా యువ భారత్" మరియు "వికసిత్ భారత్ 2047" వంటి జాతీయ అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ఈ కాన్క్లేవ్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సెమినార్‌కు విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఉచితం కాగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లకు రూ.200, ఇతరులకు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎస్. రవికుమార్, డా. బి.వి. రాఘవేందర్, డా. ఎం. గాలెన్న, డా. ఏ. ఈశ్వర్ కుమార్, ఎన్ఎస్ఎస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## కాలనీల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి

### ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు



జాలువారే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, ఎఇ

**ఉప్పునుంతల,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఉప్పునుంతలలో పలు కాలనీ లలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. మంగళవారం పంచాయతీ ఎఇ మహేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లతో కలిసి బిసి కాలనీ తూర్పులో వర్షాకాలంలో జాలు పారుతున్న ప్రాంతాన్ని మొరంపోసి పరిష్కరించేందుకు కృషి చేశారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వాకి నీరు లేక వారు క్యూరింగ్‌కు ఇబ్బంది పడుతున్నారని శాశ్వత పరిష్కారం కోసం పైపులైన్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న రెండు ఇండ్ల వారికి గ్రామ పంచాయతీ నుంచి తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా క్యూరింగ్ కోసం నిరు అంధిస్తున్నారు. శాశ్వత పరిష్కారం కోసం గ్రామపంచాయతీ సిబ్బందితో పైప్ లైన్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించి వెంటనే పనులు ప్రారంభించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఆదేశించారు. ఎన్నికల సమయంలో తమ కాలనీలో ఉన్న ఇండ్ల మధ్య వర్షాకాలంలో జాలు పారి నడవడానికి వీలు లేకుండా ఉన్న ప్రాంతాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆమె మేరకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ను ఆ కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తున్న వారిలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్,ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, వార్డు సభ్యులు మల్లేష్, వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,అంతటి శేఖర్ గౌడ్, పాత్కుల రామచంద్రయ్య,గోకారం శ్రీనివాసులు, ఇబ్రహీం ( బొజ్జయ్య) తదితరులు ఉన్నారు.



ఎస్సీ కాలనీలో శాశ్వత పైప్ లైన్ ఏర్పాటును పరిశీలిస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

## బహుజన రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలి

### బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవ కరపత్రం విడుదల



అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో బిఎస్పి ఆవిర్భావ దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**అమరచింత, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలు ఏకతాటిపై ఉండి బహుజన రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని బీఎస్పీ వనపర్తి జిల్లా ఇన్చార్జి మాసన్న, బీఎస్పీ జోనల్ ఇన్చార్జి, గణపురం కృష్ణ, డీఎస్పీ అమరచింత ఆత్మకూరు ఉమ్మడి మండలాల ఇన్చార్జి, డీలర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో బిఎస్పి ఆవిర్భావ దినోత్సవ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న బహుజనాల పండుగ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీని కాన్షిరాం బీఎస్పీ పార్టీని స్థాపించారని వారు అన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలు ఆర్థికంగా సామాజికంగా పూర్తిగా వెనుకబాటు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు ఇప్పటికైనా వెనుకబడిన కులాలను అభివృద్ధి పరచాలని వారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వాగ్దానాలు చేసిన పాలక ప్రభుత్వాలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని వారు అన్నారు. బహుజనుల హక్కుల సాధనకై ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి, బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహబూబ్‌నగర్ నేషనల్ ఫంక్షన్ హాల్ లో బహుజనుల సభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారు కోరారు.

## లింగంపేట్‌లో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు



క్రీడా ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్న దృశ్యం

**జడ్చర్ల ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**జడ్చర్ల మండల్ లింగంపేట్ గ్రామంలో ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవ్‌లో భాగంగా లింగంపేట్ గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రౌండ్‌ని పరిశీలిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కన్వీనర్ ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షులు యాట రామకృష్ణ, ముదిరాజ్, ఓబీసీ మండల అధ్యక్షులు శివకుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, తదితరులు క్రీడా ప్రాంగణాన్ని పర్యవేక్షించడం జరిగింది.

## విజయవంతంగా కళా మేళా



కళా మేళాలో పాల్గొన్న విద్యార్థులతో అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ప్రభుత్వఉపాధ్యాయ విద్యాకళాశాలలో 2వ సెమిస్టరు విద్యార్థులకు బిఇడికోర్స్‌లో భాగముగా కళావిద్య (ఆర్ట్ ఎడ్యుకేషన్) పై"ఆర్ట్‌మేళా"నిర్వహించారు.విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని "కొలాజ్‌వర్క్" ఒరిగామి,పప్పేట్‌లో వారి నైపుణ్యంతో వివిధ రకములైన ఆక్టివిటీ ఇన్నోవేటివ్ మోడల్స్ చేసు కొని ప్రదర్శన నిర్వహించారు.మ్యూజిక్,డ్రాయింగ్, డాన్స్(నృత్య) డ్రామాలతో ఉత్సహంగా పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతం చేసినందుకు విద్యార్థులను,జి.శాంతి,ఆర్ట్‌ఎడ్యుకేషన్ అధ్యాపకురాలిని అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో సూపరింటెండెంట్ రామకృష్ణరావు,అధ్యాపక బృందం డా.శ్రీకాంత్, డా.జనార్దన్ రెడ్డి, డా.ముజుముర్రహ్మాన్, గులాం మోహినుద్దీన్, రియాజుద్దీన్, సురేష్, గట్టు విష్ణు, రామేశ్వరి, శైలజ, సనాతస్లీమ్, బసవరాజప్ప, భానుప్రకాష్, జవహర్, రోహిణి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆర్థిక సహాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రేవల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన కుంటి దానమ్మ భర్త ఎర్రన్న (80) గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూపు సభ్యులు మృతురాలి కుమారుడు నిరంజన్‌కు రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబే ద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి.కురుమన్న, ఉపాధ్యక్షులు బి.శీను,కోశాధికారి కే.రాజు,ప్రచార కార్యదర్శి కే.కిరణ్, హెల్పింగ్‌హాండ్స్ గ్రూప్‌సభ్యులు వి.బుడ్డయ్య,టి.రమేష్,పి.సుల్తాన్, పి.రాములు,కే.మధు,బి.శీను,కే.కుర్మయ్య, వి.రా ములు, కే.రాములు, టి.బాలపీరు, టి. దేవరాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ప్రాథమిక విద్యా



**వీపనగండ్ల ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**అంగన్వాడి సెంటర్లలో ప్రాథమికవిద్య అవసరంఉందని అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ బాయిమహేశ్వరి కమల అభిప్రాయపడ్డారు.వారుఈ సందర్భంగా మాట్లాడుతూ పసిపిల్లలకు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యను అందిస్తేనే భవిష్యత్తులో విద్యలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని అంగన్వాడీ టీచర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి సిహెచ్ రుత్విక బర్త్ డే వేడుకలను చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు.పసిపిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా రావాలంటే పౌష్టికరమైన ఆహారంఅందించినప్పుడే చిన్నారుల మనసుల్లో విద్యాబీజాలు నాటిన అమ్మ ఒడి కేంద్రాలుగా అంగన్వాడిసెంటర్లు నిలుస్తాయన్నారు.బర్త్డేవేడుకల సందర్భంగా బాలామృతంతో తయారుచేసిన కేకు,చాక్లెట్లు చిన్నారులకు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో ఆశకార్యకర్త రాణి. హెల్పర్ లచ్చుక్మురువ సాయిబాబా.కమ్మరిమురళీధర్,ఆచారి, సాయమ్మ, అలివేల,చెన్నమ్మ, పండు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులకు ఘన స్వాగతం


రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం పలుకుతున్న నాయకులు

**వెల్దండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదు నుండి నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకువిచ్చేసిన సందర్భం గా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వారికి స్వాగ తం పలికి బొకే అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్య క్షులు యన్నం భూపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి మోతిలాల్ నాయక్, సంజీవ్ యాదవ్, పర్వత్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు హరికిషన్‌నాయక్, శంకర్‌నాయక్ సర్పంచులు మట్ట యాదమ్మ, వెంకటయ్యగౌడ్, కేశ మల్లకృష్ణ, గున్నేళ్ల శ్రీనివాస్, అన్వర్ పాషా, గాన్యా నాయక్. ఫుల్ సింగ్, లక్ష్మణ స్వామి, తారా సింగ్, పుల్లయ్య, ఎర్ర శ్రీను ముదిరాజ్, పురుషోత్తం చారి, ఈదులపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీలో ఇద్దరు కోఆప్షన్ సభ్యుల పదవుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల

**భూత్పూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న రెండు(2) కోఆప్షన్ సభ్యుల పదవులను భర్తీ చేసేందుకు మున్సిపల్ కమిషనర్ పి చంద్రశేఖర్‌రావు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఇద్దరిలో ఒకటి మహిళకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మున్సి పాలిటీలో అల్పసంఖ్యాక వర్గాలకు చెందినటువంటి ఐదేండ్ల పూర్వానుభవం కల్గిన 21ఏళ్ల నిండిన వ్యక్తుల నుంచి కోఆప్షన్ సభ్యుల పదవుల కోసం అభ్యర్థనలు స్వీకరిస్తున్నట్లు కమిషనర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఈ నెల 13న సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు సభ్యుడిగా మున్సిపాలిటీ పరిపాలనా విభాగంలోను, కనీసంఐదేండ్ల అనుభవం కల్గి, ముస్లిం, క్రిష్టియన్. సిక్కు, బుద్దిస్, పార్సిస్ తదితర సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఈ పదవులకు అర్హులని పేర్కొన్నారు.

## నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యం సమర్పించాలి

**నారాయణపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీసీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యా న్ని ప్రభుత్వానికి తప్పనిసరిగా సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. డిఎం సివిఎస్‌సి, డిటిసిఎస్‌సి అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ 2025, 26 సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్ డెలివరీలపై సమగ్రంగా చర్చించిన ఆయన, రబీ 2025, 26 కోసం వరి కేటాయింపులకు అవసరమైన బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలను సమర్పించాలని సూచించారు. అలాగే మిల్లర్ల వద్ద మిగిలిపోయిన గోనె సంచులను వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశించారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ విరాళం

**నారాయణపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నారాయణ పేట మండలం కోటకొండ గ్రామంలో నిర్మా ణంలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ తరఫున విరాళం అందిం చారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లికండ్ల రామకృష్ణ గ్రామానికి వచ్చి నిర్మాణ పనులను పరిశీ లించారు విగ్రహ పనులు త్వరగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు పిల్లికండ్ల జయశ్రీ, వెంకట్రాములు చేతుల మీదుగా రూ. 1,51,116 విరాళాన్ని అందించారు. రామకృష్ణ చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారు దేవాలయాల అభివృద్ధి, పాఠశాలల పురోగతికి తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గుడిబడి బాగుంటే ఊరు బాగుంటుంది అనే భావనతో ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ సేన నాయకులు రామకృష్ణకు, ఆయన తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆయనతో కలిసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొ న్నారు. గ్రామంలో విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. విగ్రహ దిమ్మె నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది గ్రామ ముఖద్వారంగా ఉన్న పురాతన ద్వారం మరమ్మత్తులు కూడా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే విగ్రహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఛత్రపతి శివాజీ సేన సభ్యులుపాల్గొన్నారు.

## విద్యదాతకు ఘన సన్మానం


విద్య దాత సాదే రాజును సన్మానిస్తున్న పట్టణ వాసులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ ఏకంగా పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధికి పాటుపడిన విద్య దాతను మంగళ వారం ఘనంగా శాలువలు కప్పి సన్మానించారు. అచ్చంపేట పట్టణా నికి చెందిన సాదేరాజు ఎయుపిఎస్ పాఠశాలకు దాదాపు రూ. 17 లక్షల వ్యయంతో పాఠశాల భవనం అభి వృద్ధి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అత్యంత ప్రమాణికమైన హంగులాలతో గేమ్స్ మెటీరియల్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు, విద్యార్థులు తరగతి గదిలో కూర్చోవడానికి బెంచి ల ఏర్పాటు, పాఠశాలను అన్ని అంగులాలతో అభివృద్ధిపరిచిన సాధే రాజును పట్టణానికి చెందిన పలువురు అభినందిస్తూ శాలువలు కప్పిఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో పేదవిద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉచితంగా దుస్తుల పంపిణీ తదితర సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేయడంతో పాటు పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేసిన విద్య దాత ను సన్మానాలతో ముంచేస్తున్నారు. ఇలాంటివారు ఉండడం మన అదృష్టమని పట్టణవాసులు హర్షిస్తున్నారు.

## డిసిసి ఉపాధ్యక్షుడుకి ఘనంగా సన్మానం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గా నియమక పత్రం అందుకున్న మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ని గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సంఘటన్ శ్రీ జన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన టి పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ చేతులమీదుగా డిసిసి ఉపాధ్యక్షుడు గా కట్ట అనం తరెడ్డి అందుకున్న నియమంతో పార్టీ శ్రేణులు, గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యం లో పార్టీ కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు తో పాటు అంతటి శేఖర్ గౌడ్, కొత్త అచ్యుతా రెడ్డి, మద్ది తిరుపతయ్య గౌడ్, పాత్కుల రామచంద్రయ్య, మాజీసింగిల్‌విండో డైరెక్టర్‌ఆలూరి శ్రీనివాసులు, మేకల రామచంద్రయ్య, కట్ట శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలను, పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిణి

**ధరూర్ ఏప్రిల్7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కుర్వవీధి లోని ప్రాథమిక పాఠశాల ను జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను, గణితం సంబంధించిన విషయాలను విద్యా ర్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వివిధ రికార్డులను అటెండన్స్ రిజిస్టర్లను, మధ్యాహ్న భోజనం రికార్డ్సు పరిశీలించడం జరిగింది. అలాగే మన ఊరు మనబడి ప్రోగ్రాం కింద మంజూరు అయిన పాఠశాల భవనంసగంలో ఆగిపోయిన విషయం గురించి, అలాగే అద్దె భవనం లో నడుస్తున్న పాఠశాల గురించి తెలుసుకోడం జరిగింది. పై అధికారులకు తెలిపి త్వరలోనే పాఠశాల భవనం పనులు పూర్తయ్యేటట్లుగా చూస్తామని చెప్పడం జరిగింది. ఆలాగే మండల కేంద్రం లోని ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాని కూడా తనిఖీ చేయడం జరిగింది. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, సిఆర్పి లు నర్సిములు, శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు



**వెల్దండ, ఏప్రిల్7 ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో వెల్దండ మండల సీనియర్ నాయకులకు రాష్ట్ర నాయకత్వం అవకాశం కల్పించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి కి అదేవిధంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోతిలాల్ కు అల్లం తోట బాయ్ తండా కు చెందిన గిరిజన నాయకులు శంకర్ నాయక్ కార్యదర్శిగా చోటు లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అన్ని విధాల కృషి చేస్తామని పార్టీ బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ, నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి, ఎంపీ మల్లురవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల ఆప్ లోడ్ వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**ఉప్పునుంతల, ఏప్రిల్7 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పు నుంతల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల కు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆరోగ్య సేవలు మరింత మెరుగు పడేలా పలు సూచనలు చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రిలోని ఓపి, ఐపి విభాగాలు, రికార్డు నిర్వాణ, ప్రయోగశాల (ల్యాబ్), మెడికల్ ఫార్మసీ తదితర విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి విభా గంలో సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అన్ని విభాగాల అధికారులతో చర్చిం చారు. అనం తరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది పట్ల ఆస్పత్రికి వచ్చే కొంత మంది రోగులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను గమనించిన కలెక్టర్ వారికి వెంటనే రోగం నయం చేసే విధానాన్ని అమలు చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగా వైద్యులు సమ యపాలన పాటించి రోగులకు సమగ్రంగా సేవలందించాలనే లక్ష్యం తో పనిచేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలోమందుల లభ్యతపై అవసరమైన పందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొలతలు రాకుండా ముందస్తు ప్రణా ళికతోపనిచేయాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. నిత్యం హాజరు పట్టికను క్రమంతప్పకుండా నిర్వహించాలని, వైద్య సిబ్బంది హాజరు పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకో వాలని, రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా సహానుభూతితో వ్యవహరించాలని ఆస్పత్రిలో సానుకూల వాతా వరణం ఉండేలా చూడాలని సూచించారు. రోగులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకో వాలని వైద్యులకు సలహా, సూచనలు అందించారు. ప్రజలకు అందుబాటులో ఉన్నప్రభుత్వాలు చేసేవాళ్లను సద్వినియోగపర్చు కోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కింద అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధా న్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ ప్రణాళికద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యసదుపాయాలనుమరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూ చించారు. ప్రజలకు నాణ్యమైన, సమయాను కూల వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్య మ్ కలెక్టర్ స్పష్ట మైన దిశానిర్దేశంఅందించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఉప్పు నుంతల తహసీల్దార్ అద్దంకి సునీత, ఉప తహసీల్దార్ రమేష్ నాయక్, వైద్య అధికారిణి డా. స్వప్న, డా. అభిలాష్, ఫార్మసిస్ట్ కుమారచారి, నర్సింగ్ అధికారిణి ఉపత్, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్, సందీప్, హోమియోపతి సిబ్బంది నజీర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సహకారంతో

## మిడ్జిల్ నాయకులకు జిల్లా కాంగ్రెస్‌లో కీలక పదవులు

■ పీసీసీ అధ్యక్షుడు, మంత్రుల సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారం ■ మండలానికి లభించిన గుర్తింపుపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం


హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మిడ్జిల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మిడ్జిల్** మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు జిల్లా స్థాయిలో కీలక పదవులు లభించడం తో మండలంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మె ల్యే అనిరుద్ రెడ్డి సహకారం, ప్రోత్సాహంతోనే మండలానికి ఈ పదవులు లభించాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన కక్కునూరి భాస్కర్‌రెడ్డి, మిడ్జిల్ గ్రామానికి చెందిన మేడిపల్లి నరేందర్‌రెడ్డిని నియమించారు. అలాగే జిల్లా కార్యదర్శులుగా మున్ననూరు గ్రామానికి చెందిన జంగయ్య, భైరంపల్లి గ్రామానికి చెందిన బి. రమేష్‌లను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముది రాజ్ సమక్షంలో నూతనంగా నియమితులైన నాయకులతో ప్రమాణ స్వీకారంచేయించి, వారికి నియామక పత్రాలను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మిడ్జిల్ మండలానికి చెందిన నాయకులకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే మండలానికి ఈ గుర్తింపు దక్కిందని, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఈ నియామకాలు ఎంతో ఉపయోగపడతా యని నాయకులు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటామని, పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎల్ల శంకర్, శ్రీశైలం నాయకులు వెంకటయ్య, గౌస్, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, ఆదాం, జహంగీర్, రాజేష్, పసుల శివతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతి మరింత బాధ్యతను తీసుకొస్తుంది

◆ నారాయణపేట జిల్లా ఎస్పీ డా.వినీత్


పదోన్నతి పొందిన కానిస్టేబుల్ శ్రీదేవిని అభినందిస్తున్న ఎస్పీ

**నారాయణపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా పోలీస్‌కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరోలో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీదేవి హెడ్ కానిస్టేబుల్‌గాపదోన్నతి పొందిన సందర్భంగా ఎస్పీ అభినందిం చారు. ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే పోలీసుల పట్ల గౌరవం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. పోలీస్ సేవలు కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుండా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు హోదా పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉన్నత స్థాయికి ఎదగడం మాత్రమే కాకుండా బాధ్యతలు పెరగడానికి సూచిక అని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో వినడం, తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగేలా కృషి చేయడం ప్రధాన కర్తవ్యమని అన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, నిరుపేదలు వంటి బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచిం చారు. శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువల ను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఎస్పీ సూచిం చారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే మరిన్ని అవకా శాలు, గుర్తింపులభిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీమహేష్, ఎస్ఐసునీత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పారిశుద్ధ్యం.. అందరికీ ఆరోగ్యం

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**దేవరకద్ర, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలను పరి శుభ్రంగా, ఆదర్శంగా తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ మధు సూదన్ నాయక్ అన్నారు. మంగళవారం దేవరకద్ర మండ లంలోని దేవరకద్ర, వెంకటయ్య పల్లి గ్రామాలలో సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సురక్షితమైన మంచినీరు, సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా ఉండే జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని అధికారులను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. అనంతరం వెంకటాపల్లి గ్రామపంచాయతీ సందర్శించి, అక్కడ జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులుగ్రామంలో ఏర్పాటు చేసిన తాగునీటి సదుపాయాలను సమీక్షించారు. సంబంధిత అధికారులకు ఈ పనులను సమర్థవంతంగా అమలు చేసి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సర్పంచ్

**దామరగిద్ద, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలను మంగళవారం గ్రామ సర్పంచ్ అనంతమ్మ కాశప్ప, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మోహన్ రాజ్ సంద ర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహారం నాణ్యత, పరి శుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేసి, ఆహారం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. దీంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. పిల్లలతో నేరుగా మాట్లాడిన వారు వారి అభ్యాసం, ఆరోగ్యం, హాజరు పరిస్థితులు, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల చెల్లింపులు, వంట సామగ్రి, వంటగది సౌకర్యాలపై విచారణ జరిపారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు ఉషనప్పను కలిసి పాఠశాల పురోగతి, అవసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరమని, విద్యార్థుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్ విద్య, కోడింగ్ నేర్పేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాఠశాలలో పరిశుభ్రత మెరుగుపరచడం, తాగునీటి సమస్య పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, అంజి, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోల్కంపల్లిలో వైద్య శిబిరం



**వంగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ప్రజలకు వైద్య సేవలను అందించి వారి ఆరోగ్యానికి కాపాడుకోవాలని డా. రమ్య పేర్కొ న్నారు. మంగళవారం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో సర్పంచ్ అంకు నారమ్మ అధ్యక్షతన విద్య, వైద్య వికాస ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు లో డా. రమ్య సౌజన్య గైనకాలజీస్టు, శరత్ వీరమళ్ళ షుగర్ వ్యాధి నిపుణులు, రంజిత్ వీరమళ్ళ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్, డా. వెంకట్ స్వామి ఆప్తాల్మాలజీ, డా. బ్రమేష్ ఆర్థోపెడిక్ యశోద హాస్పిటల్ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మనోహర్ రావులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికీ మందులను పంపిణి చేశారు. ఎపి మల్లయ్య, తలారి దుర్గాప్రసాద్, అంకు సురేందర్. జూపల్లి చిన్న జంగయ్య, భోజరాజు శ్రీనివాసులు, సయ్యద్ నిజాముద్దీన్, సూర్య శంకర ఆనంద్, ఇంజమూరి గణేష్, నరేందర్ గౌడ్, కాశీనాథం, కొల్లే జయంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి ప్రజలకు గొప్ప వరం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**ధరూర్ ఏప్రిల్7, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామా లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కు లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారు లకు అందజేశారు. ధరూర్ మండలం లో 31 మంది లబ్ధిదారులకు 8 లక్ష, 56,000 వేలు రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**మద్దూరు, ఏప్రిల్7 ప్రభాతవార్త:** మద్దూరు మండల రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మద్దూరు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి రోజా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఢిల్లీ కర్ సరస్వతి, వైస్ చైర్మన్ భాగ్యశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూళ్ళ నరసింహులు, రఘుపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, మైమూద్, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు పర్యటన విజయవంతం చేయాలి

టిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.నాగరాజు

**వనపర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మాజీ మంత్రి హరీష్‌రావు ఈనెల 9వ తారీఖున గొల్లపల్లి, చిర్క పల్లి, రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాటనికి సంఘీభావం తెలపడానికి వస్తున్నారు. రైతులు ప్రజలు యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని వచ్చి సభను విజయవంతం చేయాలని ఉమ్మడి గోపాల్‌పేట సోషల్ మీడియా కన్వీనర్ గోపాల్‌పేట నాగరాజు పిలుపునిచ్చారు.

## క్రీడాకారులకు బెల్ట్‌ల ప్రదానం

**ధరూర్ ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో టైక్వాండో బెల్ట్ ఎగ్జామినేషన్ నిర్వహించడం జరిగింది. మాస్టర్ రషీద్ స్టూడెంట్స్ వందమంది పైగా రావడం జరిగింది. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ టైక్వాండో సెక్రెటరీ మాస్టర్ కె శ్రీహరి రావడం జరిగింది. ఈ బెల్ట్ ఎగ్జామినేషన్ నందు ఎగ్జామినర్‌గా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టెక్నికల్ చైర్మన్ మాస్టర్ శ్రీనివాసులుశెట్టి జోగులాంబ గద్వాల జిల్లా ట్రెజరర్ మాస్టర్ రవికుమార్ బెల్ట్‌ఎగ్జామ్ తీసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మాస్టర్ కె శ్రీహరి చేతుల మీదుగా బెల్టులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ స్టేట్ తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి మాట్లాడుతూ మే నెలలో 15,16,17 తారీకు జోగులాంబ గద్వాల జిల్లా బృందావన్ గార్డెన్ లో ఓపెన్ నేషనల్ టైక్వాండో పాల్గొని మంచి పథకాలుసాధించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించడం జరి గింది. మండల్ కోచ్ రసీదును అభినందించడం జరిగింది.

## టిబి ముక్తా భారత్ అభియాన్ విజయవంతం

**వీపనగండ్ల ఏప్రిల్7, ప్రభాతవార్త:** టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నాడు విజయవంతంగా వీపనగండ్ల పి హెచ్ సి లో నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ రాజ శేఖర్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలు టీబీ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని ఈ వ్యాధుల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఆయన సూచించారు. టీబీ స్క్రీనింగ్ మరియు చికిత్స సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ప్రజలు గమనించి ఆరోగ్య కేంద్రానికి రావాలని ఆయన సూచించారు. ఉచితంగా మందుల పంపిణీ కూడాచేయడం జరుగుతుందనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కేశవులు హెల్త్ అసిస్టెంట్లు జహంగీర్ రామచంద్రమ్మ భారతి అలాగే టిబి అలర్ట్ టీం సభ్యులు ప్రవీణ్ ధర్మ వినోద్ లక్ష్మీ నారాయణ మదన్ ఎక్రే టెక్నీషియన్ వహీద్ మరియు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మక్తల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మక్తల్ మండల డిటిఎఫ్ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా మక్తల్ మండలం నూతన అధ్యక్షురాలిగా శ్రీవిద్య, ఉపాధ్యక్షులుగావై. చంద్రశేఖర్., ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్, సహాయ కార్యదర్శులుగా గోలపల్లి కురుమూర్తి, మానస జిల్లా కౌన్సిలర్‌గా పరంధాములు ఎన్నుకొ న్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గత రెండు దశాబ్దాలుగా, కామన్ స్కూల్ విద్యా విధానం కోసం, శాస్త్రీయమైన విద్యా విధానం కోసం, నిరంతరాయంగా ఉద్యమిస్తోందని జిల్లా డిటిఎఫ్ ప్రధానకార్యదర్శి డీజీసూర్యచంద్ర అన్నారు. వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతతో, ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యలపై, ఉపాధ్యాయవ్యతిరేక జీవోలపై, ప్రభుత్వ విధానాలపై మాట్లాడు తూనే, అంతే బాధ్యతతో విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుందనీ కొనియాడారు. అందరికీ ఒకే విధమైన నాణ్యమైన విద్య అందడం డిటిఎఫ్ సామాజిక లక్ష్యాలలో ప్రధానమైందని ఆయన అభిప్రాయ పడ్డారు.

## ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించాలి

**మద్దూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కోసం 150 గజాల స్థలం ఇవ్వాలని సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి కి జర్నలిస్టుల సంఘం తరఫున మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనుకూలంగా స్పందిస్తూ రెవెన్యూ అధికారులతో ఈ విషయంపై చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నాగరాజు, బలరాం, జర్నలిస్టు సంఘం అధ్యక్షులు విజయ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే



**దేవరకద్ర, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే,శాలువాతో ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతం ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై అధ్యక్షుని ఆత్మీయ స్వాగతంపలికారు.అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడికి, ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులకు దేవరకద్ర ఎమ్మెల్యే కు గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ లాండ్ నిధులతో దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సెకిళ్ల పంపిణీ

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్7 ప్రభాతవార్త:** దివ్యాంగుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి,జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా 9 మందికి 12 లక్షల 31 వేల రూపాయలతో దివ్యాంగులకు ఉపయుక్తమయ్యే ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను ఈ సందర్భంగా దివ్యాంగులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, డా.రాజేష్ రెడ్డి, డా. వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ట్రైసైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా. మల్లు రవి మాట్లాడుతూ తన ఎంపీ నిధులను సంక్షేమానికి, విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా, ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ల వంటి సహాయక పరికరాలు దివ్యాంగుల స్వతంత్ర జీవనానికి ఎంతో తోడ్పడతాయని ఆయన తెలిపారు. ఇలాంటి పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వారు ఇతరులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి దిశగా ముందుకుసాగగలరని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా డిడబ్ల్యూఓ రాజేశ్వరి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచులు గ్రామ అభివృద్ధికి సహకరించాలి

◆ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**మాగనూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మాగనూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు వారి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మపల్లి గ్రామంలో సోమవారం ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా సర్పంచ్‌కు సమాచారం ఇవ్వలేదని అధికారులపై అసహనం వ్యక్తం చేయడం సరైంది కాదన్నారు. గృహప్రవేశం ఉన్నగోవిందమ్మ పిలుపు మేరకే నాయకులు హాజరైనట్టు తెలిపారు. అభివృద్ధి విషయంలో అన్ని పార్టీల సర్పంచులకు ఎలాంటి తేడా లేకుండా ప్రజా ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.

## కూలిన మట్టి ఇల్లు

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం రాత్రి హఠాత్తుగా మంటి ఇల్లు కూలడంతో తృటిలో ప్రమాదం తప్పింది. చిన్నచింతకుంటలోని తొమ్మిదో వార్డులో కురువ సునీతకు చెందిన మట్టి ఇల్లు రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో వంట పాత్రలు తీసుకొని వెళ్లిన కొద్ది నిమిషాలకే మట్టి ఇల్లు పైకప్పు కూలిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంట్లో ఉన్న తనకు బయటికి రాగానే ఇల్లు కూలడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇంట్లో ఉన్న సమయంలో పైకప్పు కూలి ఉంటే ప్రాణాలు పోయేవని కురువ సునీత ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్న మట్టి ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులైనకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె వేడుకుంది. మంగళవారం ఉదయం తహసిల్దార్ ఎల్లన్న కూలిన మట్టి ఇల్లును పరిశీలించారు. భర్త లేని సునీతకు ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు కృషి చేస్తానని తహసిల్దార్ తెలిపారు.

## గ్రామాలకు సాగునీరు అందించడానికి కృషి

● వనపర్తి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఐ.సత్యరెడ్డి

**పెద్దమందడి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలంలోని చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఐ.సత్య రెడ్డి అన్నారు. మంగళవారం తొడుగుడుపల్లి గ్రామంలో రైతులతో సమావేశమై వరి పంటల పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న వరి పంట ఎండిపోకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పామిరెడ్డిపల్లి కెనాల్ ద్వారా నీటిని చివరి ఆయకట్టు గ్రామాలకు కూడా సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దమందడి, చిన్నమందడి, అల్వాల ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పైభాగంలో ఉన్న చెరువుల తూములు తెరవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే మెగారెడ్డి సహకారంతోబుద్ధారం కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేయడం తమ బాధ్యతగా తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా దదువుడపల్లి రైతులతో మాట్లాడి నీటిని పంపడంపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో దురుగుపల్లి రైతులతో పాటు పెద్దమందడి సింగిల్‌విండో డైరెక్టర్ నరేష్, పార్టీ నాయకులు పల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడికి దక్కిన గౌరవం

● 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణం ● జిల్లా సెక్రెటరీగా యాదగిరి రావు

**వంగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కష్టల్లోనూ... విజయల్లోనూ...పదవులు ఉన్నా లేకపోయినా...కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,కార్యకర్తల కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకుడికి అరుదైనా గౌరవం దక్కింది. వంగూరు మండల కేంద్రంలో అనేకమందిని కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్ది,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడిప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడు యాదగిరి రావు.కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుండే నాయకుడు మాజీ ఎంపీటీసీ సభ్యులుయాదగిరి రావు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లా సెక్రటరీగా నియమించడంతోఆయనకు అరుదైనాగౌరవందక్కింది.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్‌గౌడ్,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,శాసన సభ్యులు డా.చిక్కుడు వంశీకృష్ణ, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా పై నమ్మకం తో నన్ను జిల్లా సెకరేట్రి గా నియమించినదుకు ఆ నమ్మకాన్ని ఒమ్ము చెయ్యకుండా పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఇది ఒక నాయకుడికి దక్కిన గౌరవం కాదు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవం అని అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర అధికారులు



**కల్వకుర్తి, ఏప్రిల్7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణం లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర అధికారులు సిడిపివో భాగ్యమ్మ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అని అరతీశారు.పిల్లల ఆరోగ్యం, బరువు గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, రికార్డులు, రిజిస్టర్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వనజ,అంగన్‌వాడీ టీచర్లు అలివేలు, మహేశ్వరీ,శభానా బేగం,ఉమెరా,సునీత,గీత, చిట్టమ్మ, రాష్ట్ర అధికారులు ఆమినోదిన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

నుంచి కార్యక్రమాలను చేపట్టాలన్నది సంకల్పంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాలకు ప్రమాణ స్వీకారాలతో పాటు నియామక పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా అందిస్తూ క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా ఎలా ముందుకు సాగాలని సూచించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం పెట్టుకున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేయాలని ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో పథకాలను చేపడుతుందని అవి క్షేత్రస్థాయిలోని ప్రజలకు వివరించే విధంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అంటే 141 సంవత్సరాల చరిత్ర కలిగినదని ఈ పార్టీలో సభ్యత్వం దొరకడమే అదృష్టంగా భావిస్తారని అలాంటిది మీకు పదవి లభించిందని పనిచేసే వారికి ఎప్పటికీ పార్టీలో గౌరవం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చి కూడా పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్నామని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ఎంతో అధ్యయనం చేసిన తర్వాత క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేస్తేప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తూ పార్టీ కార్యక్రమాలను చేపడితే బాగుంటుందన్న లక్ష్యంతో సంఘటన్ సోచన్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో కుల సర్వే తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల ఆవశ్యకతను గుర్తించడం జరిగిందని అందులో భాగంగానే 52 మున్సిపాలిటీలలో బీసీలకు సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కోరితే పట్టించుకోలేదన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల తోపాటు అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని సూచించారు. రెండేళ్లలో 70 వేల ఉద్యోగాల కల్పన ఉచిత రవాణా సన్న బియ్యం వంటి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం గోదావరిలో పోసిందన్నారు. ఆ ప్రాజెక్టుతో ప్రయోజనాలు అంతంత మాత్రమే అన్నారు. 2028 29 ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండవసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బావ బామ్మర్దులు ఎవరు సీఎంకావాలని పోటీపడుతున్నారని కెసిఆర్ కుటుంబంలో డబ్బుల పంపకాల కొట్లాటలే సరిపోయాయి అన్నారు. మోదీతో పేద ప్రజలకు జరిగింది శూన్యమని బడా బాబులకే మోడీ అండగా ఉంటారన్నది ఈ 13 ఏళ్ల పాలనలో స్పష్టమైనది అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో క్రూడ్ ఆయిల్ ధర 153 డాలర్లకు ఉంటే పెట్రోల్ 60 రూపాయలకు మించలేదన్నారు ప్రస్తుతం మార్కెట్లో 45 డాలర్లకు క్రూడ్ ఆయిల్ దొరుకుతుంటే పెట్రోల్ మాత్రం 110 రూపాయలకు చేరిందని విమర్శించారు. ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ ఇన్చార్జ్ సచిన్ సావంత్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగాసంఘటన్ సోచన్‌అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాలను ఎన్నుకోవడం బూత్ లెవల్లో పార్టీని బలోపేతం చేయడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. కొత్త సభ్యులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యల పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు.పేదల అభ్యున్నతే లక్ష్యంగా కమిటీలు పనిచేయాలన్నారు. 2014లో జూట మాటలతో వికసిత్ భారత్ పేరుతో గుజరాత్ మోడల్ పేరుతో బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ఎక్కడ కూడా భారతదేశం అభివృద్ధి చెందలేదని జూటా మాటలతో అధికారం దక్కించుకున్నారని మోడీని విమర్శించారు.అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లురవి,మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు డా. వంశీకృష్ణ, డా. కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచందర్ రెడ్డి లు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మీనాక్షి నటరాజన్, ఇందిరా శర్మన్, కేతూరి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందజేయాలి

**గద్వాల ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రజలకు రెవెన్యూ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉండవెల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా, నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను సందర్శించి తనిఖీ చేశారు. మొదట పట్టణంలోని మర్రికుంట పాల కేంద్రం వెనుక నిర్మిస్తున్న నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రస్తుతం వనపర్తి పట్టణంలో ఎన్ని నీటి ట్యాంకులు ఉన్నాయని వాటి సామర్థ్యం ఎంత అని కలెక్టర్ ఆరా తీశారు. పబ్లిక్ హెల్త్ డిఈ స్పందిస్తూ ప్రస్తుతం వనపర్తి పట్టణంలో 6.5ఎంఎల్‌డి సామర్థ్యంతో 30వాటర్ ట్యాంకులు ఉన్నాయని చెప్పారు. ఇంకా పట్టణానికి అదనంగా 5.5 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకులు అవసరం ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం అమృత్ పథకంలో భాగంగా 8 ట్యాంకులు మంజూరైనట్లు, వాటిలో 5 ట్యాంకుల పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూట్యాంక్ నిర్మాణంవేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.దీంతోపాటుగా మున్సిపాలిటీపరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ సందర్శన...**

వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని పెద్దగూడెం శివారులోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని కలెక్టర్ సందర్శించారు. కాలనీలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన సిసి రోడ్డు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కాలనీలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులేఉంటున్నారా లేదాతనిఖీ చేయమని తహసిల్దార్‌కు సూచించారు. కాలనీవాసులు తాగునీరు సహా పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతులలకు ఇబ్బందులు రానీయొద్దు

● సాఫీగా ధాన్యం సేకరించాలి ● అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ● మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన యాసంగి 202526 వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిపిఎంలు, ఏపిఎంలు, సిసిలు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లకు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిఈఓలు,కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లు,టాబ్ ఆపరేటర్,వ్యవసాయ శాఖ ఏ. డి.లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఏ.ఈ.ఓ.లు,మార్కెట్ కమిటీ కార్యదర్శులు,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లు,రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు,ధాన్యం కొనుగోలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగాలించాలన్నారు. ధాన్యం కొనుగోలు లో ఎటువంటి అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారుకొనుగోలు కేంద్రాలను ఎత్తైన,అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్‌డిఓ,సహకార శాఖ అధికారులకు సూచించారు సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో 173 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 3 వ వారంలో ధాన్యం వస్తుందని అధికారులు వివరించ గా ,ఆ లోపు కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయాలని సూచించారు ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్ లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం,టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2389 రూ.లు,సాధారణ రకం 2369 మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలాచూడాల్సిన గురుతర బాధ్యత అధికారుల పై ఉందన్నారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే 3 రోజుల్లో ఖాతాల్లో చెల్లింపులు చేయాలని అన్నారు.రైతుకు నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన కలిగించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన వెంటనే ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ సాఫ్ట్ వేర్‌లో రైతులనమోదు చేసినాణ్యత ప్రమాణాలు పాటించి సీనియారిటీ ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత, తేమశాతం సక్రమంగా ఖచ్చితంగా పరీక్షించాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరి ప్రియ, డిఆర్‌డిఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప, శ్రీనివాస్,పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్,జిల్లా సహకార అధికారి కృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ , జిల్లా మార్కెటింగ్ అధికారిని బాల మణితదితరులు పాల్గొన్నారు.

## త్వరలో హెలి టూరిజం

**జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ**

**కొల్లాపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో టూరిజం దినదిన అభివృద్ధి చెందుతుందని, పలు ప్రాంతాల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుల సహకారంతో త్వరలోనే దేశ విదేశాల నుండి వచ్చే టూరిస్ట్ ల కోసం హెలికాప్టర్ ద్వారా హెలి టూరిజం ప్రారంభించనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ అన్నారు. మంగళవారం హెలి టూరిజం లో భాగంగా సోమశిల గ్రామంలో నిర్మిస్తున్న ఎలిప్యాడ్ నిర్మాణాన్ని జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో పర్యాటక రంగంలో సోమశిల గ్రామానికి దేశవ్యాప్తంగా గుర్తింపు రానుందని ఈ నెల9 నుంచి పర్యాటకులకు అందుబాటులోకి హెలి టూరిజం సేవలుహైదరాబాద్ నుంచి సోమశిల గ్రామంలోని కృష్ణానది అందాలతో పాటుగా శ్రీశైలం వరకు హెలికాప్టర్ ద్వారా పర్యాటకులకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెలి టూరిజం సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా సోమశిలలో జరుగుతున్న హెలిప్యాడ్ పనులను ఆయన పరిశీలించారు.పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో సోమశిల గ్రామంతో పాటుగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎన్నో ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను మరింతగా ఆకర్షించి ఆయా గ్రామాల ప్రజల జీవనోపాధికి దోహదపడుతున్నాయనీ, పర్యాటక రంగంలో మంత్రి జూపల్లి చేస్తున్న కృషి ఆయా గ్రామాల ప్రజలతో పాటు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు కూడా హర్షిస్తున్నరన్నారు.

## రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు

**ధాన్యంలో భారీ వ్యత్యాసం!**

**ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువ రూ.8 కోట్ల పై మాటే**

**వనపర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఖిల్లాగణపురం మండలం సోలిపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఇండస్ట్రీస్ (ఎస్ఎల్ఎన్ఎస్) రైస్ మిల్‌లో జిల్లా పౌరసరపరాల అధికారి కాశీ విశ్వనాథ్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన అధికారులకు దాన్యంలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం నుండి 2022, ఖరీఫ్ సిజన్ నుండి 2024 వరకు మొత్తం ధాన్యం 7303.506 మెట్రిక్ టన్నులు సదరు రైస్ మిల్లుకు కేటాయించగా ఇప్పటివరకు తిరిగి ప్రభుత్వానికి 3874.478 ఎంటిఎస్ మాత్రమే చెల్లించారు. ప్రస్తుతం రైస్ మిల్లులో 13.32 ఎంటిఎస్ మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. కాగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం 3415.961 ఎంటిఎస్ బకాయి విలువ సుమారు రూ. 8 కోట్లకు పైగానే ఉన్నట్లు డి.ఎస్.ఓ వెల్లడించారు.



రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా సివిల్ సప్లై అధికారులు

## అమృత్ 2.0 పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. రిజిస్ట్రేషన్, ఈకేవైసీ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా అందించే సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకొని,సమయానికివాటిని పరిష్కరించాలన్నారు. సెన్సస్ కార్యకలాపాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం వచ్చిన పదవ తరగతి విద్యార్థినితో కలెక్టర్ మాట్లాడి, ఆమె వివరాలను తెలుసుకుని,సర్టిఫికెట్‌లను త్వరితగతిన జారీ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అలాగే నూతనంగా నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉండవెల్లిలోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగంచేసుకొని,గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకుసూచించారు.ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్‌అక్కడి ఉద్యోగుల పనితీరునుపరిశీలించారు. ఉపాధిహామీ పనులను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా కూలీల సంఖ్యను పెంచాలని, కూలీలకు ఎప్పటికప్పుడు వంద శాతం చెల్లింపులు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ ధరణిషా, ఎంపీడీవో తిరుపతయ్య, ఇతర అధికారులు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విమల్ చౌదరి సేవలు భేష్

● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** వ్యాపారవేత్త విమల్ చౌదరి సేవలు భేష్ అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపూర్ మండలం మోత్కులకుంట తండా గ్రామ పంచాయతీలో తన సొంత ఖర్చులతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడం పట్ల విమల్ చౌదరిని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందించారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్‌తో పాటు విద్యార్థులు కంప్యూటర్ శిక్షణలో రాణించాలని వారికి కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి దాతలను ప్రోత్సహించాలని విద్యాభివృద్ధికికృషి చేసినవిమల్‌చౌదరిని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విమల్ చౌదరితో కలిసి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గీతా కృష్ణ నాయక్ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేశారు.

## వైద్య శిబిరం విజయవంతం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ కార్యక్రమాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేట్ డబుల్ బెడ్ రూమ్‌కాలనీలో మెడికల్ క్యాంప్, కమ్యూనిటీ హాల్‌లో లీగల్ అవేర్నెస్ క్యాంపు ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబ్ నగర్ కార్యదర్శి డి.ఇందిరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించబడగా, వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. అలాగే, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. డీఎమ్‌హెచ్‌ఓ మహబూబ్ నగర్ టీ.కృష్ణ, కార్పొరేటర్ మహబూబ్‌నగర్‌సత్యం, గాయత్రి ఆప్త మలజీ,శ్వేత జనరల్ మెడిసిన్, అక్షిత,ఉదయ్ ఆర్థోపెడిక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి : కేసు నమోదు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కుటుంబ సభ్యులతో కొట్లాడి గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన వెంకటాపురం గ్రామంలో జరిగింది.ఏఎస్ఐ మన్యపురెడ్డి వివరాల ప్రకారం శ్రీరంగాపూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ తాగుడుకు బానిసై తాగిన మైకంలో కుటుంబ సభ్యులతో కొట్లాడి గతనెల 14న రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోగా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని భార్య అనురాధ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల చూసి పొలం దగ్గరకు వెళ్లి చూడగా అతని పక్కనే గడ్డి మందు డబ్బా కనబడగా వెంటనే అనుమానం వచ్చిచికిత్స కోసం పెబ్బేరు హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మరుసటిరోజు కర్నూల్ హాస్పిటల్ లో చేర్చారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడం జరిగింది. మృతుని భార్య అనురాధ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మన్యపు రెడ్డి కేసు నమోదు చేసి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి విచారణ చేపట్టారని తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

**వీపనగండ్ల ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు వీపనగండ్ల ఎస్సై జె నరేష్ కుమార్ తెలిపారు. బుధవారం మధ్య రాత్రి మరియు మంగళవారం తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ట్రాక్టర్ మరియు సంగినేనిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ రెండుకూడా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని వాటిపై మంగళవారం రోజు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఇసుకను తరలించే ట్రాక్టర్లు ఏవైతే ఉన్నావో వాటికి ఆన్లైన్ పరిమితులు ఉండాలని అవి లేనియెడల అక్రమంగా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయవలసి ఉంటుందని దీన్ని గమనించి ఇసుకను ఎవరు కూడా అక్రమంగా తరలించవద్దని ఆయన కోరారు.

## విద్యుత్ వైర్లను తగిలిన రెడ్మిక్స్ వాహనం

● విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

**రేవల్లి, ఏప్రిల్7 ప్రభాతవార్త:** రేవల్లి మండలం శానాయపల్లికి సమీపంలో షోదా కంపెనీ చెందిన వెళుతున్నటువంటి రెడీ మిక్స్ లారీ ఏపీ 39 యుపీ 3884 లారీ, కొంకలపల్లి గ్రామ సమీపంలో లెవెన్ కెవి ఏదుల ఫీడర్ విద్యుత్ వైర్లను వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి విద్యుత్ వైర్లను ఢీకొట్టడంతో,విద్యుత్తు లైనుకు తగలడం వలన దాదాపు నాలుగు ఎల్‌టి లైన్ పోల్స్ విరిగిపోవడం జరిగింది. అలాగే 2 ఎల్టీ లైన్ పోల్స్ డ్యామేజ్ అవ్వడం వల్ల అదేవిధంగా 11 కెవి ఏదుల ఫీడర్ కు సంబంధించిన రెండు క్రాస్ ఆమ్స్ ఇన్సులేటర్స్ డ్యామేజ్ అవడం జరిగింది. పది పోల్స్ కండక్టర్ డామేజ్ కావడంతో రేవల్లి పోలీస్ స్టేషన్ లో రేవల్లి మండలాధికారి ఏఈ శ్రీశైలం ఫిర్యాదు మేరకు డ్రైవర్ రాజుపై ఎస్సై రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలోని మద్దూరు గ్రామ సమీపంలో గల ఊక చెట్టు వాగు నుంచి నుంచి మంగళవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టీఎస్ 32 బి 8672 గల ట్రాక్టర్ ఉంద్యాల సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ ఉపేంద్ర, ట్రాక్టర్‌ను తహసిల్దారు ఎల్లన్నకు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు.

## లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

**మాగనూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ బాబు మంగళవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఈ నెల ఐదవ తేదీన వర్కూర్ గ్రామానికి చెందిన మొనమొళ్ల రవి అతని కుమారుడు శ్రీకాంత్ తో మాగనూర్ లో పని ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతున్న సమయంలో చౌరస్తాలో వర్కూర్ వైపు మలుపు తిరుగుతుండగా రాయచూర్ నుండి మక్తల్ వైపు అతివేగంగా వెళుతున్న లారీ ఢీ కొట్టినట్టు తెలిపారు. రవి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. రవి భార్య సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.